నేడు వేంకటేశ్వరస్వామివారి కల్యాణ మహోత్సవం

అబిడ్స్,నవంబర్ 1: గుడిమల్కాపూర్, మహేశ్‌నగర్ కాలనీలో శనివారం శ్రీ వేంకటేశ్వరస్వామి అలివేలు మంగా పద్మావతి తల్లి సమేత కల్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కల్యాణ మహోత్సవాన్ని భాస్కర భట్ల రాహుల్ శర్మ నేతృత్వంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం కాలనీలో వినాయక ప్రతిమను ప్రతిష్టించే స్థలంలో ఈ కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపా రు. శనివారం సాయంత్రం ఐదు గంటలకు ఈ మహోత్సవం ప్రారంభమై రాత్రి 8 గంటల వరకు కొనసాగుతుందని వివరించారు. ఈ మహోత్సవంలో కాలనీ ప్రజలందరూ పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించాలన్నారు. ఈ మహోత్సవం అనంతరం కాలనీ పుర వీధుల్లో పల్లకి సేవా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ మహోత్సవానికి అధికార, అనధికార ప్రముఖులు విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని వారు తెలిపారు.

ఎల్ ఎల్ ఎం పరీక్ష వాయిదా

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 1: ఓయూ పరిధిలో ఈనెల 9న జరగాల్సిన ఎల్ఎల్ఎం పరీక్షను వాయిదా వేసినట్టు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజు జరగాల్సిన పరీక్షను తిరిగి ఈనెల 12న నిర్వహించనున్నట్టు చెప్పారు. పరీక్ష కేంద్రం, సమయంలో ఎటువంటి మార్పు ఉండబోదని స్పష్టం చేశారు. ఇతర వివరాలకు ఓయూవెబ్‌సైట్ www.osmania.ac.in లో చూసుకోవచ్చన్నారు.

ఎమ్మెల్యే టి.హరీశ్‌రావుకు దీపావళి శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

అంబరాన్నంటిన దీపావళి సంబురాలు

దీపావళి పండుగను అంబర్‌పేట నియోజకవర్గ ప్రజలు ఆనందోత్సవాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. నియోజకవర్గంలోని కాచిగూడ, నల్లకుంట, గోల్నాక, అంబర్‌పేట, బాగ్‌అంబర్‌పేట, తదితర డివిజన్లలో ఈ వేడుకలు వైభవంగా జరిగాయి. ఆలయాలు, ఇండ్లలో లక్ష్మీదేవి పూజలు చేశారు. సాయంత్రం ప్రతి ఇంటి ముందు పటాకుల మోత మోగాయి. చిన్నా పెద్దా తేడా లేకుండా పటాకులు కాల్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్.. మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే టి.హరీశ్‌రావును కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే.. బాగ్‌అంబర్‌పేట డివిజన్ కార్పొరేటర్ బి.పద్మావెంకట్‌రెడ్డి కూడా హరీశ్‌రావును కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. బాగ్‌అంబర్‌పేట డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీహెచ్ చంద్రమోహన్, నాయకులు ఎం.అరుణ్‌కుమార్‌రెడ్డి , తదితరులు ఎమ్మెల్యే కాలేరును కలిసి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. – *అంబర్‌పేట, నవంబర్ 1*

మాజీ మంత్రి హరీశ్‌రావుకు పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్న బాగ్‌అంబర్‌పేట డివిజన్ కార్పొరేటర్ పద్మావెంకట్‌రెడ్డి, తదితరులు

ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్న బాగ్‌అంబర్‌పేట డివిజన్ బీఆర్ఎస్ నాయకులు

సరోజినిదేవి కంటి దవాఖానలో రోగులకు పరామర్శ..

దీపావళి పండుగ సందర్భంగా పటాకులు కాల్చుతూ.. కంటి గాయాలు అయి మెహిదీపట్నం సరోజినిదేవి కంటి ఆస్పత్రికి చికిత్స కోసం వచ్చిన వారిని నాంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మహ్మద్ మాజీద్ హుస్సేన్ శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా క్షతగాత్రులకు నాణ్యమైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. – *మెహిదీపట్నం నవంబర్ 1*

భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయంలో పూజలు

దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయంలో ఆల్ ఇండియా ఓల్డ్ టెంపుల్ రినోవేషన్ ట్రస్ట్ చైర్మన్ ఆర్‌కే జైన్, కార్యదర్శి రిథేశ్ జాగిర్దార్, సరస్వతి ఉపాసకులు దైవజ్ఞ శర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం ట్రస్టీ శశికళా వారిని సన్మానించారు. – *సుల్తాన్‌బజార్, నవంబర్ 1*

రైల్వే ప్రయాణికులకు భద్రత, భరోసా..

కాచిగూడ,నవంబర్ 1: రైల్వే ప్రయాణికులకు భద్రత, భరోసా ఇస్తూ, ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలు సమకూర్చడమే ధ్యేయమని హైదరాబాద్ డివిజనల్ రైల్వే అసిస్టెంట్ కమర్షియల్ మేనేజర్ కె.గోవిందర్‌రావు అన్నారు. కాచిగూడ స్టేషన్ డైరెక్టర్ కె.బాలాజీ ఆధ్వర్యంలో రైల్వే అధికారులు శుక్రవారం కాచిగూడ రైల్వేస్టేషన్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గోవిందర్‌రావు, బాలాజీ మాట్లాడుతూ ..పండుగల సందర్భాల్లో ప్రయాణికుల రద్దీని తట్టుకునేందుకు సిస్టమిక్ మేనేజ్‌మెంట్‌ను నిర్ధారించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుత దీపావళి, ఛట్ పూజ పండుగల సందర్భంగా రైల్వే ప్రయాణికుల రద్దీ గణనీయంగా పెరిగిందన్నారు. అందుకు రైల్వే సంస్థ హైదరాబాద్ డివిజన్ పరిధిలో ప్రయాణికుల రద్దీని వ్యవస్థాగతంగా నిర్వహిందుకు 6 ప్రత్యేక రైళ్లతోపాటు అనేక చర్యలు తీసుకున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ డివిజనల్ రైల్వే పీఆర్ఐ శైలేంద్రకుమార్, సీపీఐ టి.రంగనాథ్, సీహెచ్ఐ అశ్విన్‌కుమార్, సీబీఎస్ఆర్ చంద్రమోహన్, రఫత్‌బేగ్, సీటీఐ వర్కీ, గణేశ్, తదితరులు పాల్గొన్నారు.

కాచిగూడ రైల్వేస్టేషన్ వద్ద గోవిందర్‌రావు, బాలాజీ, శైలేంద్రకుమార్,తదితరులు

బీసీ సంక్షేమ సంఘం పోరాటాల ఫలితమే

మెస్ చార్జీల పెంపు

బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం

సమావేశంలో మాట్లాడుతున్న బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు సత్యం

కాచిగూడ, నవంబర్ 1: జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య చేసిన పోరాటాల ఫలితంగా తెలంగాణ ప్రభుత్వం దిగివచ్చి రాష్ట్రంలోని హాస్టళ్ళు, గురుకుల పాఠశాల విద్యార్థుల మెస్ చార్జీలను పెంచిందని..అందుకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం కాచిగూడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మెస్ చార్జీల నిర్ణయంతో రాష్ట్రంలోని హాస్టళ్ళు, గురుకులలో చదువుతున్న 8 లక్షల 50 వేల మందికి ప్రయోజనం చేకూరిందని పేర్కొన్నారు. అదే విధంగా రాష్ట్రంలోని 295 బీసీ కాలేజ్ హాస్టళ్ళు, 321 గురుకుల పాఠశాలల్లో చదివే విద్యార్థులకు సొంత భవనాలు లేవని, సీఎం రేవంత్‌రెడ్డి విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని వెంటనే సొంత భవనాలను నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు చౌటుపల్లి సురేశ్, మురళీకృష్ణ, పండరీనాథ్, సూర్యనారాయణ, జానయ్య, బీసీ నాయకులు పాల్గొన్నారు.

దీపావళి శుభాకాంక్షలు

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను శుక్రవారం కార్వాన్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, మాజీ కార్పొరేటర్ మిత్ర కృష్ణ, యువ నాయకుడు అభిషేక్‌లు మర్యాదపూర్వకంగా కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

– మెహిదీపట్నం

3న ఉచిత వివాహ పరిచయ వేదిక

కాచిగూడ,నవంబర్ 1: ఉచిత వివాహ పరిచయ వేదికలను సద్వినియోగం చేసుకోవాలని విశ్వకర్మ ఫౌం డేషన్ వ్యవస్థాపకుడు అడ్లూరి రవీంద్రాచారి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం విశ్వకర్మ ఫౌండేషన్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ..విశ్వబ్రాహ్మణ యువతి, యువకుల కోసం ఈ నెల 3న వరంగల్‌లోని భద్రకాళి టెంపుల్ రోడ్డు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో ఉద యం 10.30 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు వివాహ పరిచయ వేదికను నిర్వహించనున్నట్లు పే ర్కొన్నారు. తెలంగాణ, ఏపీ యువతి, యువకులు ఈ వివాహ పరిచయ వేదికల్లో పాల్గొని వివాహో సంబంధాలు పెంపొందించుకోవాలని సూ చించారు. వివరాల కోసం 9491888266,9848199744 లలో సంప్రదించాలని కోరారు.



దున్నపోతుల విన్యాసాలను తిలకిస్తున్న మాజీ మంత్రి కృష్ణయాదవ్, రమేశ్‌యాదవ్

నింబోలిఅడ్డాలో సదర్ వేడుకలు

కాచిగూడ, నవంబర్ 1: తెలంగాణ సంప్రదాయాలకు యాదవ సోదరులు నిర్వహించే సదర్ వేడుకలు ప్రతీకగా నిలుస్తాయని మాజీ మంత్రి కృష్ణయాదవ్ అన్నారు. అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర కార్యదర్శి కన్నె రమేశ్‌యాదవ్ ఆధ్వర్యంలో నింబోలిఅడ్డాలో నిర్వహించిన సదర్ ఉత్సవాలను పురస్కరించుకుని వివిధ రకాల దున్నపోతుల విన్యాసాలకు కార్పొరేటర్లు హాజరై తిలకించారు. ఈ కార్యక్రమంలో కాచిగూడ కార్పొరేటర్ ఉమ రమేశ్‌యాదవ్, శంకర్‌యాదవ్, యాదవ సంఘం అధ్యక్షుడు బాబురావుయాదవ్, ఆర్.లక్ష్మణ్‌యాదవ్, డాక్టర్ గౌతంరావు, జగ్గుయాదవ్, మహేందర్ యాదవ్, శ్రీనివాస్‌యాదవ్, పాండుయాదవ్, జగ్గుయాదవ్, మురళీ, మల్లేశ్, సురేశ్, ఓం ప్రకాశ్, శ్రీశైలం, రవియాదవ్, సుభాశ్‌పటేల్, నర్సింగ్‌యాదవ్‌తో పాటు నేతలు పాల్గొన్నారు.

బధిరుల అనాథాశ్రమంలో పటాకుల పంపిణీ

దీపావళి పండుగ సందర్భంగా అంబర్‌పేట డివిజన్ కార్పొరేటర్ విజయ్ కుమార్‌గౌడ్ సేవా కార్యక్రమం నిర్వహించారు. గురువారం మలక్‌పేట బధిరుల అనాథ ఆశ్రమంలోని విద్యార్థులకు పటాకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, సురేందర్, ప్రకాశ్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు. – *గోల్నాక, నవంబర్ 1*

సదర్ వేడుకల్లో రాజకీయాలకు అతీతంగా పాల్గొనాలి

వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న యాదవసేవా సంఘం ప్రతినిధులు

కాచిగూడ, నవంబర్ 1: యాదవసేవా సంఘం ఆధ్వర్యంలో గత 17 ఏండ్లుగా నారాయణగూడలో నిర్వహించే సదర్ సమ్మేళన స్వాగత వేదిక వేడుకలను వైభవంగా నిర్వహిస్తున్నట్లు సంఘం ప్రతినిధులు సి.వినోదయాదవ్, మదన్‌యాదవ్, వెంకటేశ్‌యాదవ్, సురేశ్‌యాదవ్, ప్రవీణ్‌యాదవ్, అనిల్‌యాదవ్, లల్లూయాదవ్, రవియాదవ్, అశోక్‌యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా యాదవసేవా సంఘం ప్రతినిధులు సమ్మేళన స్వాగత వేదిక వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రేపు నారాయణగూడలో నిర్వహించే సదర్ ఉత్సవాలకు హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, నగర మేయర్ విజయలక్ష్మి, రాజ్యసభ సభ్యులు అనిల్‌కుమార్‌యాదవ్, డాక్టర్ లక్ష్మణ్, పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, రఘు నందన్‌రావు, అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, దానం నాగేందర్, రాజాసింగ్ తోపాటు నగరంలోని కార్పొటర్లు, యాదవులు పాల్గొంటారని వారు పేర్కొన్నారు.

కురుమలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని గొంగడి, రుమాలు,శాలువాతో సత్కరించిన ఉప్పల్ కురుమ సంఘం నూతన కమిటీ సభ్యులు

అబిడ్స్,నవంబర్ 1: కురుమలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఉప్పల్ కురుమ సంఘం నూతనంగా ఎన్నికైన కమిటీ ఆయనను కలిసి గొంగడి, రుమాలు, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీరప్పస్వామి గుడి ప్రాంగణంలో కల్యాణ మండపం ఏర్పాటుకు తనవంతు సహాయం చేస్తానని అన్నారు. అనంతరం ఆయన.. ఏలుగుట్ట చైర్మన్ జన్ని రఘు కురుమ, సోము బాలమణితో పాటు నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను సన్మానించి , ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గొరిగే మల్లేశ్ కురుమ, రేవు కృష్ణ కురుమ, గొరిగే పెద్ద మల్లేశ్, కొల్లు ఐలయ్య కురుమ పాల్గొన్నారు.

నూతన కమిటీ సభ్యులు..

ఉప్పల్ కురుమ సంఘం నూతన కమిటీ అధ్యక్షుడిగా చిందం వెంకటేశ్ కురుమ, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా బర్ల కృష్ణ కురుమ, ఉపాధ్యక్షులుగా కొండ్ర హను మంతు కురుమ, కర్రే శ్రీనివాస్ కురుమ, కోశాధికారిగా శాగ పెంటయ్య కురుమ, ఉప్పల్ కురుమ యువత కమిటీ అధ్యక్షులుగా ముత్యంగారి రాఖేశ్ కురుమ, ప్రధాన కార్యదర్శిగా కరికే మహేశ్, ఉప్పల్ కురుమ మహిళా కమిటీ ఉపాధ్యక్షురాలుగా ముత్యంగారి లత కురుమ, ప్రధాన కార్యదర్శిగా కెమిడి ఇందిర కురుమ, తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

నిత్య అన్నప్రసాదం

మణికొండ : ప్రతి సంవత్సరం అయ్యప్ప మాలధారలకు నిత్యఅన్నప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామని మణికొండ మున్సిపాలిటీ వైస్‌చైర్మన్ నరేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మణికొండ శివాలయంలో స్వాములకు నిత్య అన్నప్రసాద వితరణ ప్రారంభించారు.

శ్మశాన వాటిక కోసం స్థల పరిశీలన

మెహిదీపట్నం నవంబర్ 1: లంగర్‌హౌస్ డివిజన్‌లోని ఇబ్రహీంబాగ్‌లో క్రిస్టియన్ శ్మశాన వాటిక కోసం స్థలం కేటాయించడానికి శుక్రవారం హైదరాబాద్ జాయింట్ కలెక్టర్ ముకుంద్‌రెడ్డి స్థలాన్ని పరిశీలించారు. ఎమ్మెల్యే మహ్మద్ కౌసర్‌మొహినుద్దీన్, గోల్కొండ తాసీల్దార్ అహల్యారెడ్డితో కలిసి ఆయన.. ఇబ్రహీంబాగ్‌లోని సర్వే నంబర్ 96,178లలో స్థలాన్ని పరిశీలించారు. స్థలం సర్వేచేయించిన అనంతరం కేటాయించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం కార్వాన్ ఎమ్మెల్యే మహ్మద్ కౌసర్‌మొహినుద్దీన్ మాట్లాడుతూ.. ప్రజల సంక్షేమం కోసం ఎంఐఎం అధ్యక్షుడు, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఆదేశాలతో నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.

ఇబ్రహీంబాగ్‌లో స్థలపరిశీలన సందర్భంగా హైదరాబాద్ జాయింట్ కలెక్టర్ ముకుందరెడ్డితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహ్మద్ కౌసర్‌మొహినుద్దీన్

డాక్టర్ జక్కుల విజయ్ రావుకు అవార్డు

సుల్తాన్‌బజార్, నవంబర్ 1: ప్రతిష్టాత్మకమైన తెలంగాణ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్స్ అప్రిసియేషన్ 2023-24 అవార్డును ప్రముఖ ఇండస్ట్రియల్ ఫిజిషియన్ స్పెషలిస్ట్ డాక్టర్ జక్కుల విజయ్‌రావు అందుకున్నారు. ఈ మేరకు శుక్రవారం కోఠిలోని ఐఎంఏ ఆడిటోరియంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దిలీప్ భానుశాలి, ఎమినెంట్ ఫిజిషియన్ అమెరికా(యూఎస్ఏ), ఏఏపీఐ అధ్యక్షుడు డాక్టర్ కత్తుల సతీశ్‌లు డాక్టర్ జక్కుల విజయ్‌రావుకు అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కాళిప్రసాద్ రావు మాట్లాడుతూ.. సామాజిక సేవా కార్యక్రమాలు, గ్రామాలను దత్తత తీసుకొని హెల్త్ క్యాంపులు, హెల్త్ ఎడ్యుకేషన్, హెల్త్ స్క్రీనింగ్ ప్రోగ్రామ్స్ ద్వారా హెల్త్ కేర్‌ను అందించడం వంటి అంశాలతో ఆవో గావ్ ఛలే కార్యక్రమం, ప్రధానంగా రక్తదాన క్యాంపుల ద్వారా ప్రాణదాతలుగా ఎంతో సేవ చేస్తున్నారని అభినందించారు. అవార్డును అందుకున్న డాక్టర్ జక్కుల విజయ్‌రావు మాట్లాడుతూ.. తనను రాష్ట్ర స్థాయి అవార్డుకు ఎంపిక చేసినందుకు ఐఎంఏ రాష్ట్ర శాఖ విభాగానికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్(ఎన్ఎఫ్‌సీ)లో హెడ్ మెడికల్ డివిజన్‌గా గత 32 సంవత్సరాలుగా సేవలందించి అవిశ్రాంత వైద్యులుగా ప్రస్తుతం సమాజానికి సేవలం దిస్తున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా ఐఎంఏ రాష్ట్ర శాఖ ప్రెసిడెంట్ ఎలెక్ట్ డాక్టర్ ద్వారకనాథ్ రెడ్డి, డాక్టర్ కిషన్ పోరండ్ల, ఈస్ట్ బ్రాంచ్ అధ్యక్షుడు డాక్టర్ రఘుపతి రెడ్డి, కార్యదర్శి డాక్టర్ నాగమోహన్ , డాక్టర్ వీఎస్ఎన్ రాజు, రాష్ట్రశాఖ కార్యదర్శి డాక్టర్ అశోక్, డాక్టర్లు జగదీశ్, రవీందర్‌రెడ్డి, దుర్గాప్రసాద్, తదితరులు డాక్టర్ జక్కులను అభినందించారు.

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దిలీప్ భానుశాలి, ఎమినెంట్ ఫిజిషియన్ అమెరికా,ఏఏపీఐ అధ్యక్షుడు డాక్టర్ కత్తుల సతీశ్‌ల చేతుల మీదుగా అవార్డును అందుకుంటున్న డాక్టర్ జక్కుల విజయ్‌రావు

వివిధ కోర్సుల పరీక్ష తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ : ఓయూ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్ష తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఏ ఇంటర్నేషనల్ స్టడీస్ రెగ్యులర్ పరీక్షలను ఈనెల 6నుంచి, ఎమ్మెస్సీ అప్లైడ్ న్యూట్రిషన్, ఎమ్మెస్సీ స్పోర్ట్స్ న్యూట్రిషన్ నాలుగో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలను 14 నుంచి నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. వివరాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలోచూసుకోవచ్చన్నారు.

అచ్చం ఎగుగుబంటిలా..

ఈ ఫొటోలో ఉన్నది చిన్నపాటి ఎలుగుబంటు అనుకుంటున్నారా..? పొరపాటు పడినట్లే ..అది ఎలుగుబంటు కాదు..అది బుజ్జి కుక్కపిల్ల. దీని పేరు చౌ..చౌ.. ఈ కుక్కలు చైనాలో ఉంటాయి. అంబర్‌పేట డీడీ కాలనీకి చెందిన రమణ అనే రిటైర్డ్ ఉద్యోగి దీన్ని చైనా నుంచి తెప్పించుకొని ఇవాన్ అనే పేరుతో పిలుస్తున్నారు. నల్లరంగులో ఉండటంతో చాలా మంతి దీన్ని ఎలుగుబంటి అనుకుంటున్నా రు. యజమాని దగ్గరకు వెళ్లి మలి దీని గురించి ఆరా తీస్తే చివరకు అది కుక్క అని తెలిసి అందరూ ఆశ్చర్యపోతున్నారు.

– *అంబర్‌పేట, నవంబర్ 1*

నల్లపోచమ్మ ఆలయంలో అమావాస్య పూజలు

అమావాస్యను పురస్కరించుకొని బజరంగ్ సేన రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ఆర్ లక్ష్మణ్ రావు ఆధ్వర్యంలో శుక్ర వారం నల్లపోచమ్మ ఆలయంలో మహా హారతితో పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్ర మంలో ప్రభు బిరాదర్, రవి, శ్రీకాంత్, విఠల్, రఘు, నరేశ్, తదితరులు పాల్గొన్నారు.

– *అబిడ్స్, నవంబర్ 1*

అఖిల భారత యాదవ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా గడ్డం శ్రీనివాస్

అబిడ్స్,నవంబర్ 1: అఖిల భారత యాదవ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా గడ్డం శ్రీనివాస్ యాదవ్ ఎన్నికయ్యారు . ఈ మేరకు శుక్రవారం మహాసభ జాతీయ అధ్యక్షుడు కె. సెల్వంయాదవ్.. గడ్డం శ్రీనివాస్ యాదవ్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. యాదవులు ఎంతో ప్రతిష్టాత్మకంగా, సంప్రదాయ బద్ధంగా సదర్ సమ్మేళనాన్ని నిర్వహిస్తారని అన్నారు. దీపావళి సందర్భంగా నిర్వహించే యాదవుల సదర్ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించేందుకు గాను నగరంలోని వివిధ ప్రాంతాల్లో నివసించే యాదవులు అధిక సంఖ్యలో తరలి రావాలని పిలుపు నిచ్చారు. తాము పెంచుకున్న దున్నపోతులను ఎంతో సుందరంగా తీర్చిదిద్ది సదరు ఉత్సవాల్లో ప్రదర్శించడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు.

పదవీ విరమణ విడ్కోలు

విక్రమ్ దంపతులను సన్మానిస్తున్న కాచిగూడ ఆర్టీసీ డిపో మేనేజర్ రఘు, తదితరులు

కాచిగూడ,నవంబర్ 1: అంకిత భావంతో పనిచేసినప్పుడే సమాజంలో గుర్తింపు ఉంటుందని కాచిగూడ ఆర్టీసీ డిపో మేనేజర్ టి.రఘు అన్నారు. కాచిగూడ డిపోలో డ్రైవర్‌గా పదవీ విరమణ చేసిన విక్రమ్‌ను కాచిగూడ డిపోలో ఉద్యోగులు, కార్మికులు విక్రమ్ సన్మానించారు. అనంతరం కాచిగూడ డిపో మేనేజర్ రఘు మాట్లాడుతూ.. ప్రయాణికులకు సేవలు అందించి ఉన్నతాధికారుల మన్నలను పొందడం గొప్ప విషయమన్నారు. ఉద్యోగ పదవీ విరమణ అనేది ప్రతి ఉద్యోగికి తప్పదని అన్నారు. అంకిత భావంతో పనిచేసి అధికారులకు, కార్మికులకు అన్ని విధాలుగా సన్నిహితంగా ఉంటూ సమాచారం సేకరించాలని అన్నారు. కార్యక్రమం లో రాములు,కార్మికులు పాల్గొన్నారు.